'డబుల్' ఇల్లు కేటాయించి ఆదుకోండి సారూ..



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట పట్టణానికి చెందిన బసవరాజ్ స్వామి అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న అతనికి బతుకుదెరువునిచ్చే ఎలాంటి ఆధారం లేదు. తలదాచుకోవడానికి కనీసం గూడు కూడా లేకపోవడంతో.. కలెక్టర్ చొరవ తీసుకుని డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలని గ్రీవెన్స్‌లో దరఖాస్తు పెట్టుకోవడానికి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చాడు. కాగా ఆయన దీన స్థితిని చూసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ వెంటనే అదనపు కలెక్టర్ వీరారెడ్డికి బాధితుడితో వినతిపత్రం అందజేయించారు. ఇద్దరు ఆడపిల్లలున్న తనకు ఓ గూడునిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.


తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ మద్దూరు

నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిధులు రాకుండా అడ్డుకున్న తహసీల్దార్ గోపాల్‌పై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొండూరు సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణులు సొంతంగా స్థలాన్ని ఏర్పాటు చేసుకొని కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించారు. కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొండూరు సతీష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణులకు స్థలం ఉందా? అని ఎంక్వయిరీ చేయాలని కోరగా తహసీల్దార్ గోపాల్ నాయి బ్రాహ్మణులకు ఇక్కడ స్థలం లేదని నివేదిక పంపారని, దీంతో నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్‌కు మంజూరైన నిధులు వెనక్కి వెళ్లాయని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు సొంతంగా స్థలం ఉన్న నిధులు రాకుండా తప్పుగా నివేదిక పంపిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకొని నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ గోపాల్‌ను వివరణ కోరగా నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు ప్రభుత్వం భూమి ఉందా అని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారని, ఇక్కడ ప్రభుత్వ స్థలం ఏమీ లేదని నివేదిక పంపించానని తెలిపారు నాయి బ్రాహ్మణులకు సొంతంగా స్థలం ఉన్న విషయం జిల్లా కలెక్టర్‌కు మళ్లీ నివేదిక పంపిస్తామని తెలిపారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 9 మే 2023

అప్పులపాలై అవస్థలు పడుతున్నం

- అభివృద్ధి పనులు చేసినా బిల్లులు మంజూరు కాలే
- ఆత్మహత్యలే శరణ్యమని సర్పంచ్‌ల ఆవేదన
- జిల్లా కలెక్టర్‌కు రామాయంపేట సర్పంచులు, ఎంపీడీవోలకు చేగుంట, నిజాంపేట సర్పంచ్‌ల మొర







నవతెలంగాణ-రామాయంపేట

గడిచిన నాలుగున్నరలుగా పంచాయతీలకు నిధులు రాక అప్పుల పాలై అవస్థల పడుతున్నామని సోమవారం రామంపేట మండల సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. పంచాయతీలకు రావలసిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు పంచాయతీ ప్రత్యేక నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సాగౌడ్ లు తెలిపారు. ఒక్కో గ్రామపంచాయతీ నుండి 30 లక్షల నుండి 50 లక్షల వరకు నిధులు బకాయి ఉన్నాయని వారన్నారు. ఇవే కాకుండా వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, అంతర్గత రోడ్లకు మొరం పోయించి లక్షలు ఖర్చు చేశామని వాపోయారు. ఈ మధ్యకాలంలో ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ పంబాల జ్యోతి భర్త శ్రీనివాస్ గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల అప్పులు పేరుకుపోయి ఇంటి నుండి వెళ్లిపోయిన ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి అనంతరం త్వరలోనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారన్నారు. కార్యక్రమంలో రామాయంపేట మండల పరిధిలోని పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వకుంటే రాజీనామా చేస్తాం

నవతెలంగాణ- చేగుంట: గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు బిల్లులు చెల్లించడం లేదని, బిల్లులు ఇవ్వకుంటే సర్పంచ్ల అందరం ముక్కుమూడిగా రాజీనామా చేస్తామని చేగుంట సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని గ్రామాల సర్పంచ్లతో కలిసి ఎంపీడీవో ఆనందమేరికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నికైన సర్పంచుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, రెండు సంవత్సరాల నుండి ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని,ఇలా ఉంటే అప్పు తీసుకొచ్చి పనులు చేస్తే వడ్డీలు పెరుగుతున్నాయి తప్ప, బిల్లులు పడడం లేదు రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మళ్ళీ అధికారంలోకి వస్తే తొడుక్కోవడానికి బట్ట కూడా కరువవుతుందని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సర్పంచుల బిల్లులు ఇవ్వాలన్నారు. ఒకవేళ బిల్లులు రాకుంటే ముక్కుముడిగా రాజీనామా చేసి ధర్నా ,రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దోరగొల్ల రాములు, వు రాడి మైపాల్, ఎల్లారెడ్డి, మోహన్ రాథోడ్, స్వాతి శ్రీనివాస్, నీరు డి సత్తమ్మ, కుమ్మరి శ్రీనివాస్, నెల్లూరు, నర్తవ్వ శ్రీకాంత్ రెడ్డి, కొటారి అశోక్, కాపు ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నిజాంపేట: మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం, ఎస్ఎఫ్ సి ఫ్రీజింగ్ తొలగించాలని కోరుతూ సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డికి సర్పంచ్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా సర్పంచులుగా పనిచేస్తూ తమ సొంత నిధులతో గ్రామంలో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఆవేదన చెందారు. కార్యక్రమంలో సర్పంచులు అమరసేనారెడ్డి, నరసింహారెడ్డి, అనిల్ కుమార్, అనూష, చంద్రవర్ధిని, కవిత, బాల్ నరసవ్వ, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నర్సింలు, లక్ష్మణ్ గౌడ్, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. గౌషాబాద్ గ్రామంలో సోమవారం జరిగిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్‌లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాబాసాహెబ్ ఆశయ సాధనకు ఎంతో కషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ విజయ్ మోహన్‌రెడ్డి, మాజీ మాజీ పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దిన్, సర్పంచ్ బ్రహ్మానందా రెడ్డి, సర్పంచ్‌లు ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు షకీల్, తుక్కరం, జహీరాబాద్ నియోజికవర్గ అంబేద్కర్ భవన నిర్మాణం అధ్యక్షులు మోగులయ్య, రాంచందర్ భీమ్ వంశీ, ఆనంద్, దశరథ్, శ్రీనివాస్, సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మనబడి పనుల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

మన-ఊరు మనబడి పథకం ద్వారా నిర్మాణం అవుతున్న పనులను సోమవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా శాఖ మౌళిక సదుపాయల అభివృద్ధి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి బడులు ప్రారంభంలోగా భవనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్డీ బాల్ రాజ్,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, జేపీ తాండ సర్పంచ్ భిక్షపతి నాయక్,మండల విద్యాధికారి టి. దేశిరెడ్డి, టీఎస్ఈడబ్ల్యుసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రచ్చ సిద్దు, కాశబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటీస్ జాబ్ మేళాలో 135 మంది ఎంపిక



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ జాబ్ మేళాకు 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 135 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా సిద్దిపేట జిల్లా ఇన్చార్జి డి.వెంకటరమణ తెలిపారు. ఈ మేళాలో టాటా ఎయిరో స్పేస్, ఫ్లిప్కార్ట్, వరుణ్ మోటార్స్ వంటి 10 కంపెనీలు పాల్గొన్నాయన్నారు. ఉద్యోగ అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణ ఇస్తారన్నారు.శిక్షణ కాలంలో ప్రతినెల రూ.10-14 వేల స్టయిఫండ్ తో పాటు భోజన వసతి కల్పిస్తారని వెల్లడించారు.అర్హత సాధించిన అభ్యర్థులను ఆయన అభినందించారు.సిద్దిపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి,ఐటిఐ కళాశాల బోధన, శిక్షణ సిబ్బంది,పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

దరఖాస్తుకు ఈనెల 14 చివరి రోజు

నవ తెలంగాణ - సిద్దిపేట

టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్, తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా ఐదు నెలలపాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖ అధికారి కవిత, టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ సిద్దిపేట, మెదక్ , సంగారెడ్డి జిల్లాలకు చెందిన పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఎస్సీ ,ఎస్టీ,బిసి, మైనారిటీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మే 14 వరకు వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 21న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష లో 55 మార్కులు జనరల్ స్టడీస్, 45 మార్కులు అర్థమేటిక్, రిసోనింగ్, ఇంగ్లీష్ ప్రశ్నలుంటాయని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్ష లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడిన 100 మంది అభ్యర్థులకు జూన్ 1 నుంచి నుంచి అక్టోబర్ 31 వరకు ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో వివిధ సబ్జెక్ట్ లలో నిష్ణాతులైన అధ్యాపకులచే ఉచిత బోధన, ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నంబర్ 9182220112, 9553167760 సంప్రదించాలని తెలిపారు.

లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం



నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు నష్టం చేసే విధానాలు ముందుకు తీసుకువచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేష్, అధ్యక్షులు ఏ.మహేందర్‌రెడ్డి అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన మేడే వారోత్సవాల ముగింపు సమావేశాన్ని తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని శివసాయి గార్డెన్స్‌లో ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం. జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడే అంటే పని గంటలకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప విప్లవ పోరాటమని గుర్తుచేశారు. కార్మిక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మలుస్తున్నారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ శక్తులకు అప్పగిస్తూ చీకటిదారులో వారితో దోస్తీ చేస్తుందన్నారు. మేడే స్ఫూర్తిగా కేంద్రం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, నూతనంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, అధ్యక్ష,కార్యదర్శులు ఏం నర్సింలు, రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా కార్యదర్శి ఆసిఫ్, బిక్షపతి, చందర్ రెడ్డి, గోపాల్, ఐకేపీ వీవోఏలు మంజుల, శిరీష తదితరులు పాల్గొన్నారు.

22వ రోజుకు సమ్మె

నవతెలంగాణ జోగిపేట : వీఓఏల నిరవధిక సమ్మెకు అందోలు మండల సమాఖ్య ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఐకేపీ వీఓఏల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం 22వ రోజు జోగిపేటలో అందోలు ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మెకు అందోలు మండల సమాఖ్య ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అందోలు మండల సమాఖ్య అధ్యక్షురాలు జి. విజయలక్ష్మి, కోశాధికారి రజిత,ఉపాధ్యక్షురాలు మాధవి, ఇ సి మెంబర్స్ స్వరూప, నాగరాణి, వెన్నెల తదితరులు పాల్గొన్ని సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీ ఓ ఏ ల అధ్యక్షులు మల్లన్న, వీ ఓ ఏ లు ఆంజనేయులు, విజయ సునీత కవిత లక్ష్మి సువర్ణ గోపాల్ అనిత రేణుక భాగయ్య, పోచయ్య, అఫ్సర్, వాసవి బాలయ్య లక్ష్మణ్ లాయక్ అలి, హర్షియ, వీరమని, చంద్రిక, స్వప్నసుప్రియ పాల్గొన్నారు.

ఎండలోనే నిరసన

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): ఐకేపీలో విధులు నిర్వహింస్తున్న వీవోఏల సమస్యస్కారం కోసం చేపట్టిన సమ్మె నేటికి 22వ రోజుకు చేరుకుంది. సమ్మెలో వేసుకున్న షామియాన తీసేసినప్పటికి మండుటెండలోనే వీవోఏలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఐకేపిలో వీవేలుగా విధులు నిర్వహిస్తున్న వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులను మంజూరు చేయాలనే డిమాండ్లతో చేపట్టిన సమ్మె ఇంకా కొనసాగుతూనే ఉంది. మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రదాన రహదారి వద్ద వీవోఏలు నిరసన శిభిరాన్ని ఏర్పాటు చేసుకున నిరసన చేపడుతున్నారు. కాగా గత రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులకు వర్షానికి వేసుకున్న షామియానా ఊడిపోయింది. అయినప్పటికి వీవోఏలు మండుటెండలోనే నిరసనను తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ గత 22 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నా తమను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. గ్రామ సంఆథయిలో మహిళా సంఘాల సభ్యులు మహిళల సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సంఆథయిలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. వెంటనే ప్రభుత్వం తమ సమ్మెను గుర్తించి తమ సమస్యలను పరిష్క్రించాలని డిమాండ్ చేశారు. అలాగే వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌లతో సంభందం లేకుండా ప్రతి నెలా వేతనాలను వ్యక్తి గత ఖాతాలో జమచేయాలని, వీవోఏలతో ఆన్‌లైన్ పనులను చేయించకూడదని, వీవోఏలపైన మహిళా సంఘాల సభ్యుల వత్తిడి ఎక్కువగా ఉందని ఎస్‌హెచ్‌జీలకు వీఎల్ఆర్, అభయహస్తం డబ్బులను చెల్లించాలని, హెచ్ఎస్‌జి మరియు వీప లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని అధ్యక్షురాలు మంజుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనురాధ, కోషాధికారి దీప, ఉపకార్యదర్శి నవనీత, మంజుల, అనసూయ. అమృత, సునంద, కల్పన, దేవి, పద్మ లక్ష్మి, సంధ్య, గీతా, సునిత, స్వాఇతి, మమత తదితరులు పాల్గొన్నారు.





ప్రాజెక్టుకు సహకరిస్తే ప్రాణాలు పోవుడేనా?

- దుమ్ముమయంగా మారిన గౌరవెల్లి
- నిత్యం లారీలతో గ్రామస్తుల ఇక్కట్లు
- పరీక్ష రాసి వస్తుంటే విద్యార్థిని ఢీకొట్టిన లారీ
- కనీసం పట్టించుకోని ప్రాజెక్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-అక్కన్నపేట

డిగ్రీ పరీక్ష రాసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న విద్యార్థిని టిప్పర్ ఢీకొన్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ప్రాజెక్టు నిర్మాణ పనుల నిమిత్తమై లారీలు, టిప్పర్లు మరో ప్రదేశం నుంచి బంకమట్టిని రిజర్వాయర్ కు తరలిస్తున్నాయి. ఇలా తరలిస్తున్న క్రమంలో కుందన్వానిపల్లి గ్రామానికి చెందిన కుందన శ్యాం (22) అనే విద్యార్థి ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో టిప్పర్ వెనకనుంచి వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే కింద పడిపోయాడు. వెంటనే చాకచక్యంతో పక్కకు తప్పుకోవడంతో టిప్పర్ బైక్ పైనుంచి దూసుకెళ్లింది. దీంతో ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జు అయింది. వెంటనే ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అక్కడికి చేరుకొని సదరు టిప్పర్ ను అడ్డుకున్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత కొంతకాలంగా టిప్పర్ లారీ డ్రైవర్లు మట్టి ఇసుక తీసుకుని చాలా వేగంగా వెళుతున్నారని, కనీసం ఇతర వాహనాలకు సైడ్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఒక ఆటోను ఢీ కొట్టిన ఘటన మరువకముందే మరో ఘటన జరిగిందని అన్నారు. ప్రాజెక్టు గ్రామానికి శాపంగా మారిందని, పనుల కోసం సహకరిస్తే మా ప్రాణాల మీదికే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రాజెక్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో తక్కువ వేగంతో వాహనాలు నడిచేలా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మా గ్రామం నుంచి ఒక్క వాహనాన్ని కూడా నడవనివ్వమని హెచ్చరించారు.

మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-నంగునూరు

గతంలో తమతో పాటు చదువుకున్న తోటి స్నేహితుడు గుండెపోటుతో అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి పూర్వ విద్యార్థులు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం నర్మెట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 పదవ తరగతి విద్యార్థులు కలిసి చదువుకున్నారు. ఈ క్రమంలో బాల్యమిత్రుడు మడిపల్లి రాజలింగం ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తాము ఎల్లపుడు ముందుంటామని చేయి చేయి కలుపుతూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బాల్య మిత్రుడు రాజలింగం మరణించడం చాలా బాధాకరమని అన్నారు. గత స్మృతుల జ్ఞాపకాలను తలంచి అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి పూర్వ విద్యార్థులు మానవతా దృక్పథంతో అతని కుటుంబానికి అండగా నిలవాలననే దృఢ సంకల్పంతో భాదిత కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ధైర్యపరుస్తూ మరెందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పంతం వెంకటేశ్, ఎండి రజాక్, పిల్లి రవీందర్, డి. ప్రసాద్, బందారం భూమయ్య, సునంద రెడ్డి, రఘుపతి రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, మహంకాళి నర్సింలు, నర్సింలు, బందారం రమేష్, నార్లపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ భూ సేకరణను ప్రక్రియను వేగంగా చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ- గజ్వేల్

కాలువల భూసేకరణ ను ప్రక్రియను వేగవంతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం గజ్వేల్ ఐఓసీ లో నీటిపారుదలశాఖ, రెవెన్యూ, సర్వే అధికారులందరితో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతులకు మేలు చేయడానికి పెద్ద ఎత్తున రిజర్వాయర్‌లను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారన్నారు. జిల్లాలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి రిజర్వాయర్ ల నుండి కాలువల ద్వారా జిల్లాలో ని ప్రతి చెరువులో నీటిని నింపడానికి కావలసిన భూసేకరణను మండలాల వారిగా అధికారులతో చర్చించారు. భూసేకరణ ప్రక్రియలో రెవెన్యూ సర్వేయర్ ల పాత్ర కీలకం అన్నారు. ప్రతి గ్రామంలో ఎ ఒక్క చెరువు కుడా ఎండకుండా ఎండాకాలంలో సైతం నీటితో కలకలాడితే రైతులకు ఎంతో మేలు చేసిన వాళ్లంఅవుతాం అన్నారు. గ్రామాల్లో మండల తహసీల్దార్, సర్వేయర్లు ఆర్డీఓల సహకారంతో కాలువల భూసేకరణ ప్రక్రియ చెయ్యాలన్నారు. కాలువలో భూమిని కోల్పోయిన రైతులు అధైర్య పడవద్దని మంచి పరిహారం ఇప్పిస్తామని తెలపాలన్నారు. మీ త్యాగం వల్ల జిల్లా మొత్తం సస్యశామలం అవుతుందనితెలపాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురైన పక్కా ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చెయ్యలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఇఎన్సి హరి రామ్, ఆర్డీఓలు అనంతరెడ్డి, విజేందర్ రెడ్డి, గడా అధికారి ముత్యం రెడ్డి, ఎడి సర్వేల్యాండ్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి

జిల్లా అదనపు పాలనాధికారి ముజమ్మిల్ ఖాన్

నవ తెలంగాణ కొండపాక : ప్రజా సమస్యలు విని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం చేపట్టారని జిల్లా అదనపు కలెక్టర్ ముజమీర్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు పాలనాధికారి అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు పాలనాధికారి మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో కార్యలయంకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు.

అర్జిదారుల నుండి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలి. అర్జిదారులకు ప్రజావాణి కార్యక్రమం పైన నమ్మకం పెరిగిందని క్రమక్రమంగా అర్జిదారుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు ఎంతో ఉత్సాహం తో పనిచేయ్యాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలపి 64 దరఖాస్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఇస్మాయిల్‌ఖాన్‌పేట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట్ గ్రామంలో యాసంగి 2022-2023కి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొంటున్నదన్నారు. చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని.. రైతులు ఆందోళన పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోనెల రఘు, బక్క యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.20కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని వీరన్నగూడెం, గుమ్మడిదల, కానుకుంట, అనంతారం, మంబాపూర్, కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల్లో రూ.3.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పటాన్చెరువు నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు దోమడుగు శంకర్, ఆంజనేయులు, బేక నీలమ్మ, చిమ్ముల నరసింహారెడ్డి, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆచార్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాలలో నేడు(మంగళవారం) మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ తెలిపారు. 2021, 2022, 2023 అకాడమిక్ సంవత్సరాల్లో పాసైన బి.ఏ, బికాం, బీఎస్సీ విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనడానికి అర్హులన్నారు. వివిధ కంపెనీల్లో 585 ఖాళీలకు ఈ మేళా నిర్వహిస్తున్నారన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నేటి ఉదయం 9 గంటలకు ఆచార్య డిగ్రీ కళాశాలకు నాలుగు సెట్స్ రెస్యూమ్స్, మూడు ఫోటోలు తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు.



గ్రామపంచాయతీ పనులపై సమీక్ష

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకట్ రెడ్డి సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూనియర్ కార్యదర్శులు సమ్మెలో ఉండడంతో.. సీనియర్ కార్యదర్శులను గ్రామాలకు ఇన్చార్జ్‌లుగా నియమించారు. నర్సరీ, హరితహారం, ఉపాధి పనుల్లో రోజు వారి కూలీలు ఎంతమంది పని చేస్తున్నారో తెల్సుకున్నారు. అలాగే వారు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచిం చారు. మండల ఏపిఓ రంగారావు, పంచాయతీ సెక్రటరీలు శిల్పా, గాయత్రి తదితరులు ఉన్నారు.



అయ్యప్ప గుడికి నీలం మధు రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ మేరకు సోమవారం ఆలయ కమిటీ ప్రతినిధులు పట్లోళ్ల జాంగిరీ రెడ్డి బృందానికి ఎన్ఎంఆర్ యువ సేన సుంకరబోయిన మహేష్ బృందం సదరు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊట్ల, దాదిగూడెం ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు



సిద్ధి వినాయక ఆలయంలో భక్తుల కిటకిట

నవతెలంగాణ-న్యాల్కల్

మండలంలోని సిద్దివినాయక ఆలయం సోమవారం సంకట హర చతుర్థిని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలా డింది. పౌర్ణమి తర్వాత ప్రతినెలా సంకట చతుర్థిని ఆలయంలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామాల ప్రజలే కాకుండా.. బీదర్, జహీరాబాద్‌తో పాటు పలు పట్టణాల నుంచి భక్తులు ఈ ఆలయానికి వచ్చి.. మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వేదమంత్రాలతో వినాయకుడిని వెండితో, పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



నిరుద్యోగ మిలియన్ మార్చ్ జయప్రదం ఏయాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఈనెల 11న సంగారెడ్డిలో జరిగే నిరుద్యోగ మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని బీజేపీ పటాన్‌చెరు కన్వీనర్ రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మే 11న సంగారెడ్డి జిల్లా కేంద్రంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ పాల్గొనే నిరుద్యోగ మిలియన్ మార్చ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలించాలని బొల్లారం శాఖ నిర్ణయించింది. కావున పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఫుల్ టైం ఇన్చార్జ్ విక్రమ్, మూడోవార్డు కౌన్సిలర్ సాయికిరణ్ రెడ్డి, సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి, మేఘనారెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జిన్నారం : నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, జిన్నారం మండల మండలం ఇంచార్జ్ బైండ్ల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు లక్ష్మణరావులు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 11న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయానే డిమాండ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ హాజరుతున్నట్టు వారు చెప్పారు. బీజేపీ మండలాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్దూరి రాజు, మద్దూరి మహేష్, అగ్రహారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అంకితభావంతో పనిచేయాలి

- ఆరోగ్య మహిళా కేంద్రాల ఉద్దేశం నెరవేరాలి
- టెస్టులు చేయడంలో జాప్యం చేయరాదు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



వైద్యులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ శరత్ ఆరోగ్య మహిళా కేంద్రాల వైద్య సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ తదితరులతో ఆరోగ్య మహిళ కార్యక్రమ పురోగతి పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమ లక్ష్యం నెరవేరేలా సంబంధిత వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రతి మంగళవారం బిలాల్పూర్, ఝరాసంగం, జిన్నారం, ఆర్సీ పూర్ లలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ఓపి మరింత పెరగాలన్నారు. అదేవిధంగా డయాగ్నస్టిక్ వందశాతం జరగాలన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రానికి వచ్చిన ప్రతి మహిళకు నిర్దేశించిన ఆయా పారామీటర్స్‌లో పరీక్షలు చేయాలని కోరారు. రెఫరల్ కేసుల్లో శ్రద్ధ తీసుకుని ఫాలోఅప్ చేయాలని ఆయా మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ప్రతివారం ఆరోగ్య మహిళా కేంద్రాలను సందర్శించాలని డిఆర్‌డిఓ, జెడ్పిసిఈఓకు సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చిన మహిళలకు పకడ్బందీ పరీక్షలు నిర్వహిస్తే ఫలితం ఉంటుందన్నారు. ఆయా వ్యాధుల లక్షణాలపై ముందుగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయా వ్యాధుల లక్షణాలకు సంబంధించి ఒక చార్టు ను తయారు చేసి, సంబంధిత ఆరోగ్య మహిళా కేంద్రాలలో ప్రదర్శించాలని సంబంధిత మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. వచ్చిన వారిని ఆయా లక్షణాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతివారం గుర్తించిన డయాగ్నస్టిక్స్, యుటిఐ, మమోగ్రఫి వివరాల నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యం మహిళ లో వచ్చిన పేషెంట్లకు సంబంధించి ఏ ఏ పరీక్షలు చేశారన్నది రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఎమర్జెన్సీ మోడ్లో టెస్టులు చేయాలన్నారు. నిర్లక్ష్య ధోరణి సహించబోమని హెచ్చరించారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఆరోగ్య మహిళకు సంబంధించిన ఆయా సిస్టం ఏర్పాటు చేయాలని, వచ్చిన రెఫరల్ కేసులన్నింటికీ మోమోగ్రఫీ చేయాలని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్‌కు సూచించారు. శాంపిల్స్ సేకరణకు సంబం ధించి టీ హబ్ వాహన షెడ్యూల్‌ను రీ షెడ్యూల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ గాయత్రీ దేవి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ అనిల్ కుమా ర్, డాక్టర్ నాగలక్ష్మి, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, మెప్మా పీడీ గీత, బిలాల్పూర్, ఝరాసంగం, జినా ్నరం, ఆర్‌సిపురం పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.



అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు

నవతెలంగాణ-న్యాల్కల్

గ్రామాల్లో పూర్తి అంధత్వ నిర్మూలనకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని మామిడ్గి సర్పంచ్ చంద్రప్ప అన్నారు. సోమవారం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ శరణయ్య స్వామి, కంటి వెలుగు డాక్టర్ శ్రీదేవి, గ్రామ నాయకులు తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, శివరాజ్, నర్సారెడ్డి తదితరులున్నారు.

నేడు జిన్నారంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలంలోని పలు గ్రామాల్లో నేడు(మంగళవారం) ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అండురు, సోలక్‌పల్లి, మంగంపేట, జగంపేట, వావిలాల, కాజిపల్లి, నల్తూరు, కొడకంచి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారన్నారు. ఎమ్మెల్యే వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మాదారం గ్రామంలో భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి

- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి
- చివరి గింజ వరకు కొంటాం..
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్ళ పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన చివరి ధాన్యం గింజనూ కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, ఇప్పటి వరకు 167 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మరో 42 కేంద్రాలను (డిసిఎంఎస్ 2, ఐకెపి 40 కేంద్రాలు) ఏర్పాటు చేయాల్సి ఉందని, వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డీఆర్‌డిఓకు సూచించారు. తడిచిన ధాన్యంను కాంట పెట్టించి కొనుగోలు చేయించి, సంబంధిత రైస్ మిల్లులకు పంపాలని ఏఈఓ లకు సూచించారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ జాప్యానికి తావివ్వరాద న్నారు. రైతులకు నష్టం జరగరా దన్నారు. ధాన్యం కొనుగోళ్ల విష యమై జిల్లాలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా, సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ తడిచిన ధాన్యం కొనడం లేదని ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైనన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యం వెంట వెంటనే దించుకోవాలని, అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైస్ మిల్లుల వద్ద కచ్చితంగా ఆరు గంటల లోగా ధాన్యం అన్లోడింగ్ కావాలని సూచించారు. వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ జరగాలని, ట్రక్ షీట్స్ రాయా లని స్పష్టం చేశారు. తహసీల్దారులు ప్రో యాక్టివ్‌గా పనిచే యాలని, పూర్తి స్థాయిలో కోఆర్డినేషన్ చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద కేటాయించిన సిట్టింగ్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల జిల్లా అధి కారులదని, రెగ్యులర్గా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్ డిఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ భాయ్, జిల్లా వ్యవసాయ శాఖ , జిల్లా మార్కె టింగ్ అధికారి, డిసిఓ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్రజావాణికి 48 అర్జీలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన అర్జీల సత్వర పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శరత్, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని సూచించారు. జాప్యానికి తావివ్వరాదని, ఎప్పటికప్పుడు వెంట వెంటనే అర్జీ దారుల విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణిలో ఐసిడిఎస్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ అభివృద్ధి శాఖ, పంచాయతీ, హౌసింగ్, రెవిన్యూ, పశుసంవర్ధక, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖలకు సంబంధించి మొత్తం 48 దరఖాస్తులు రాగా, అందులో 18 రెవెన్యూ శాఖ కు సంబంధించినవి కాగా, 30 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా భరోసా డే..



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని భరోసా కార్యాలయంలో సోమవారం 'భరోసా డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. 2016 మే 7న హైదరాబాద్ కేంద్రంగా తొలి భరోసా కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 7న భరోసా డే జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కేక్ కట్ చేసి, కొంత మంది బాధితులకు చిరు జ్ఞాపిక అందించారు. బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో ఉష ద్వారా బాధితులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల వినియోగం ఎక్కువవుతున్న ఈ రోజుల్లో యువత ఎక్కువగా సెల్ ఫోన్‌లకు ఆకర్షితులౌతూ అనేకరకాల మోసాలకు గురి అవుతున్నా రన్నారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచాయాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుకోవడానికి అన్నిరకాల సదుపాయాలున్న ఈ హైటెక్ యుగంలో యువత తమ కెరీర్ పై దృష్టి సారించాలని భరోసా డే వేడుకలలో యువతకు దిశానిర్దేశం చేశారు. మహిళలు పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే సత్వర న్యాయం జరుగుతుందన్నారు. భరోసా సిబ్బంది సేవలను కొనియాడుతూ.. సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన బాధిత మహిళలకు కొండంత ధైర్యాన్ని ఇస్తూ నిష్ణాతులైన కౌన్సెలర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు ఎంతో మంది బాధితులను బాధ నుండి విముక్తి కలిపించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్, కౌన్సెలింగ్ మరియు కాంపెన్సేషన్) అందేలా ఈ భరోసా సెంటర్ చూస్తుందన్నారు. ఈ భరోసా సెంటర్ ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్‌లలో అవగాహన ప్రివెంటేషన్ ఆఫ్ చైల్డ్ సెక్సువల్ అబ్యూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుంచి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి టౌన్ యస్‌హెచ్ఓ శ్రీధర్‌రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ యస్‌హెచ్ఓ ఇన్స్పెక్టర్ హేమరాణి, మహిళా పీఎస్ ఎస్ఐ రాణి, బ్రహ్మకుమారీస్ టీం, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి పల్లెలో రూ.20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీరోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రంజోల్‌లో రూ.20 లక్షల ఎస్‌డిఎఫ్ ప్రత్యేక అభివృద్ధి నిధులతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి శాయశక్తుల్లా కృషి చేస్తున్నదన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. శంకుస్థా పనలు చేసిన పనులను తక్షణమే ప్రారంభించి.. నాణ్యతా లోపాలు లేకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ గుండప్ప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహి ఉద్దిన్, నాయకులు వైజ్యనాత్, డాక్టర్ చంద్ర శేకర్, మధరామ్ రెడ్డీ, సత్యం ముదిరాజ్, పద్మశాలి అధ్యక్షులు రాంచం దర్, దోమల ప్రవీణ్ ఆత్మ డైరెక్టర్, కోట రమేష్, చాకలి వెంకట్, మంగలి తుల్జరం, సంగ్రం, నాగుల కృష్ణ, పద్మశాలి సంగ సభ్యులు, డి ఈ దీప్చంద్ , మోహన్ శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ.. జేపీఎస్‌ల నిరసన





నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రొహిబిషనరీ ముగిసిన తమను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టిన విషయం విధితమే. అయితే సమ్మెలో భాగంగా ఆదివారం ఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహిళా కార్యదర్శులు బతుకమ్మ ఆడుతూ నిరసన చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన కోరిక తీర్చాలని కోరారు. మూడేండ్ల ప్రొహిబిషనరీ కాలంతో 2018లో జీ.ఓ విడుదల అయిందని.. అయితే ఇప్పటికీ నాలుగేండ్లు గడిచినా రెగ్యులర్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మద్దతు తెలిపిన పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు..

మండల కేంద్రలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రవి కుమార్ ఆధ్వర్యంలో చేస్తున్న శాంతియుత నిరాహార దీక్షకు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్ మద్దతు తెలిపారు. నాలుగేండ్లు గడిచినా గడిచినా జేపీఎ స్‌లను రెగ్యులర్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెం టనే వారిని రెగ్యులర్ చేసి.. సమస్యలు పరిష్కరించాలన్నారు.

జహీరాబాద్ : నిరవధిక సమ్మెలో భాగంగా 11వ రోజైన సోమవారం.. దీక్షా శిబిరం వద్ద బతుకమ్మ ఆడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని పాటలు పాడారు. ప్రభుత్వ పథకాలన్నీ గ్రామస్థాయిలో లబ్దిదారులకు చేరవేర్చడంతో పాటు విజయవంతంగా అమలు జరిగేందుకు కృషి చేస్తున్నా తమ పట్ల ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. వెంటనే తమను రెగ్యులర్ ఏయాలని డిమాండ్ చేశారు. ఆ నిరసనలో రాజు, చందన, సత్యవతి, రవళి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు







నవతెలంగాణ-నారాయణఖేడ్

హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన ప్రియాంక గాంధీ నిరుద్యోగ సంఘర్షణ సభకు టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం గర్జించిన నిరుద్యోగ లోకం.. అదే రాష్ట్రంలో నేడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సంగారెడ్డి : నిరుద్యోగ సంఘర్షణ సభ జంగ్ సైరన్.. ప్రియాంక గాంధీ సభకు సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ కార్యదర్శి తూపాజీ అనంత కిషన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రియాంకగాంధీ సమక్షంలో నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటి స్తా రన్నారు. తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జార్జ్, వెంకట్‌రాజు, రాజు,యాదగిరి,తహర్ పాషా తదితరులు ఉన్నారు

జిన్నారం : పటాన్ చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్,సోలక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, గడ్డపోతారం పోతారం ఎంపిటిసి బానాబాయి ఆధ్వర్యంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ రవీందర్ గౌడ్ బృందం మాట్లాడుతూ.. అటు కేంద్రం ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఇందిరామ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీనీ రాబోయే ఎన్నికల్లో ప్రజలు బంపర్ మెజార్టీతో గెలిపించబోతున్నారనీ ధీమా వ్యక్తం చేశారు. తరలి వెళ్లిన వారిలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంఘటిత కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

సంఘటిత కార్మిక వర్గానికి తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏ.లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రోజూవారీగా కూలిపని చేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పిఎఫ్, లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. అసంఘటిత వర్గానికి ఎలాంటి బెనిఫిట్స్ రావడం లేదన్నారు. వారిని ఓటు బ్యాంకు లాగానే ప్రభుత్వాలు వాడుకుంటున్నాయన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా.. అసంఘటిత కార్మిక బతుకులు మాత్రం ఇప్పటికీ మారలేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా వీరి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5000 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామానికి చెందిన మంగళి కిష్టయ్య, పద్మ దంపతుల ప్రథమ పుత్రిక వివాహానికి రావాలని కోరుతూ సోమవారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డికి ఆమె స్వగృహంలో ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాష బోయిన దయాకర్, మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజలింగంగౌడ్, సొసైటీ డైరెక్టర్ సోమన్న మైపాల్, మరియు బైండ్ల మల్లేష్ మంగళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి..



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని.. మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డిలు అన్నారు. సోమవారం శివంపేట మండల పరిధిలోని సీతారాం తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి మోసాలకు ఆస్కారం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాణి రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, సర్పంచ్ చెన్న, ఉప సర్పంచ్ వాసు తదితరులు ఉన్నారు.



పేదింటి వధువు వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండల పరిధిలోని భీమ్లాతాండాకు చెందిన గుగులోత్ నాజీ యమునాల కూతురు వివాహానికి సోమవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.5వేల ఆర్థిక సాయాన్ని వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్లా తండా సర్పంచ్ చెన్న, నాయకులు కృష్ణారావు, నరేష్, రమేష్, దేవేందర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిలిపిచెడ్

చిలిపిచేడ్ గ్రామానికి చెందిన నూతన వధూవరులు ఇటిక్యాల రమేష్, నిరీషలను సోమవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లుట్ల బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్, ఇటిక్యాల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత



నవతెలంగాణ-నిజాంపేట

మండలకేంద్రంలో సోమవారం అనుమతులు లేకుండా ఇసుకను తరలి స్తున్న లారీని రెవెన్యూ, అధికారులు పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేర కు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నట్టు ఇంచార్జ్ తహశీల్దార్ గంగాప్రసా ద్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే.. కేసు నమోదు చేస్తామని.. ప్రభుత్వ అనుమతులు తీసుకొని తరలించాలని సూచించారు.



పెద్దమ్మ-పెద్దరాజు గుడికి విరాళం అందజేత

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజు పదో వార్షికోత్సవం జాతరలో భాగంగా దేవాలయానికి, ఇబ్రహీంపూర్ వెంకటేశ్వర ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్‌రావు దేశముఖ్ సోమవారం రెడ్డిపల్లి గ్రామం పెద్దమ్మ దేవాలయంలో గుడి జాతరకు రూ.21వేలు విరాళం అందజేశారు. పెద్దమ్మ ఆశీస్సులతో పచ్చని పంటలు, ఆయురారోగ్యాలు గ్రామ ప్రజలందరూ సిరిసంపదలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ బాలచంద్రం, మాజీ ఉపసర్పంచ్, ముదిరాజ్ సంఘం సభ్యులుపాల్గొన్నారు.



వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చందాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ ప్రారంభించారు. రైతులందరూ వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, సీసీ అంజయ్య, వివో సంతోష, గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నవతెలంగాణ- నిజాంపేట్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. నస్కల్‌లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని యుద్ధప్రతిపాదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు లేక రైతులు, హమాలీలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, భూమయ్య,బాలరాజువ్వ లక్ష్మిపాల్గొన్నారు.



ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

నవతెలంగాణ-టేక్మాల్

బోడుమెట్పల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, భద్రకాళి అమ్మవారికి సోమవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అమ్మవారిని అలంకరించి గ్రామస్తులు బోనాలను ఊరేగించారు. ఆలయ ధర్మకర్త, ఉప్పు బసవరాజ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో ప్రజలే ప్రభుత్వాన్ని పీకేస్తారు

- నై తెలంగాణ అన్నోళ్లకే పదవులు, ఉద్యోగాలు
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు
- పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం



నవతెలంగాణ-మెదక్‌టౌన్

ఆరు నెలల్లో ప్రజలే ఈ ప్రభుత్వాన్ని పీకేస్తారని, నై తెలంగాణ అన్నోళ్లకే పదవులు, ఉద్యోగాలు కేటాయిస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ ఆరోపించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ.. కష్టపడి చదివి పరీక్షలు రాసి.. ఉద్యోగాలు సాధించిన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరితే ఉద్యోగాలు పీకేస్తానని చెప్పడం దుర్మార్గమన్నారు. ఎన్నడూ నాలుగు లైన్ల పరీక్ష రాయని ఎర్రబెల్లి దయాకర్ రావు.. పంచాయతీ కార్యదర్శులను పీకేస్తా అంటూ బెదిరించడం ఏంటని, అంత ధైర్యం మంత్రి ఎర్రబెల్లికి ఉందా అంటూ సవాల్ చేశారు. మహిళా ఉద్యోగుల పట్ల మంత్రి వ్యవహరించిన తీరు రాష్ట్రం మొత్తం తెసుసని గుర్తు చేశారు. ఉద్యోగులు అంటే గౌరవం లేని మంత్రి.. అంతకంటే ఎక్కువ ఇంకేం మాట్లాడతాడని ఎద్దేవా చేశారు. పంచాయతీ కార్యదర్శుల పక్షాన తాను వకల్త పుచ్చుకుంటానని సవాల్ విసిరారు. జిల్లాలో సీఎం, ముఖ్యమైన మంత్రులు ఉన్న జిల్లా కలెక్టరేట్ లో కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువ ఉన్నారన్నారు. మంత్రి హరీశ్‌రావు గ్రామ సచివాలయంలో కూర్చుని సమస్యలు చూశారా అని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శులు కష్టపడి పని చేస్తున్నారని అలాంటివారిని రెగ్యులర్ చేయాలన్నారు. ముక్కుపచ్చలారని కొడుకు, కూతుళ్లను తీసుకొని టెంటు కింద కూర్చోవడం బాధాకరమని అన్నారు. జై తెలంగాణ అన్న వారికి కేసీఆర్ దగ్గర ఏమీ రావడం లేదని, సూటు వేసుకొని సూటు కేసులో పట్టుకొచ్చిన వాళ్లకు అన్నీ వస్తున్నాయని ఆరోపించారు. 2019 ఎన్నికలకు ముందు ఒక్క మహిళా మంత్రి లేని క్యాబినెట్ నడిపించారని, స్థానిక మహిళ నేత తెలంగాణ కోసం ఉద్యమాలు చేసిన ఆమెకు అన్యాయం చేసి.. ఇతర పార్టీ నుంచి వచ్చిన మహిళలకు మంత్రి పదవులు కట్టబెట్టారని ఆరోపించారు. ఉద్యమంలో దెబ్బలు తిన్నాం.. తెలంగాణ వస్తే రాష్ట్రం వచ్చిన తెల్లారి నుంచి కాంట్రాక్ట్ అనే పదం ఉండదు అన్న సీఎం కేసీఆర్ ఆ విషయం విస్మరించారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిలను నాలుగేళ్లుగా రెగ్యులర్ చేయకపోవడంతో వారు పలుచోట్ల ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 33 జిల్లాల కలెక్టరేట్ ల వద్ద టెంట్లు వేసుకుని కూర్చున్న పంచాయతీ కార్యదర్శుల ఆందోళన ప్రభుత్వానికి పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన కార్యదర్శులు పీకేసే పరిస్థితి ఉండదన్నారు. అలాంటి సాహసానికి ప్రభుత్వం పాల్పడితే బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మురళియాదవ్, జిల్లా అధ్యక్షుడు కుమార్, ప్రవీణ్‌రెడ్డి, శ్యామల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను పరామర్శించిన జెడ్పీటీసీ

- ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండల పరిధిలోని టిక్యా దేవమ్మగూడ సర్పంచ్ తుక్య నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సోమవారం మల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లి సర్పంచ్‌ను పరమర్శించారు. ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం జెడ్పీటీసీ పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండా యువకులు శ్రీనివాస్ ,సికిందర్ ఉన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి





నవతెలంగాణ-టేక్మాల్

ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని, చంద్రుతండా, అచ్చన్నపల్లి, షాబాద్‌తాండా, ఎలూపేట్, ఎల్లుగొండ గ్రామాల్లో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. కల్లాల వద్దనే ధాన్యాన్ని తూర్పార పట్టాలని.. తేమ లేకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకుని రావాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర కల్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి ఎంపీపీ చింత స్వప్న రవి, అవినాష్ కుమార్, మాజీ జడ్పిటిసి ముక్తార్, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్, సర్పంచులు శ్రీనివాస్ తాస్యే, చంద్రశేఖర్ అశోక్, స్రవంతి సర్దార్, బోయిని నారాయణ, బోరంచ స్థాయిలు, నాయకులు, మహేందర్, సాయిలు, యాదయ్య, గోవింద చారి భాస్కర్, ఎంపీడీవో భారతి, రామకృష్ణ శ్రీనివాస్

స్వాతంత్ర్య సమరయోధుడి కుటుంబానికి పరామర్శ..

స్వాతంత్ర సమరయోధుడు చల్లవీర్ సంగప్ప(91) ఇటీవలే మృతి చెందగా.. అతని కుటుంబాన్ని అందోల్ ఎమ్మెల్యే చాంటి క్రాంతి కిరణ్ సోమవారం పరామర్శించారు. సంగప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంగప్ప స్వాతంత్ర సంగ్రామంలో గుల్బర్గా జైల్లో 9 నెలలు జైలు జీవితాన్ని అనుభవించి వచ్చారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. కాగా అలాంగి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించడం నహర్షించదగ్గ విషయమని వారిని ఓదర్చారు.

అలాగే బీఆర్ఎస్ కోరంపల్లి గ్రామ అధ్యక్షుడి మామ అనారోగ్యంతో బాధపడుతూ.. ఆస్పత్రి పాలవడంతో ఆయన్ను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఎల్ఓసి అందజేస్తామని భరోసా ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ లక్ష్యం.

నవతెలంగాణ-రేగోడు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో.. ఎలాంటి దళారులు లేకుండా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందేట్టు చూస్తున్నదన్నారు. అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలంలోని లబ్దిదారులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫిరోజ్, రేగోడు సర్పంచ్ నర్సింలు, బీఆర్ఎస్ రేగోడు గ్రామాధ్యక్షుడు రాచొటి సుభాష్, ఎంపీటీసీ నర్సింలు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్, పీఏసీఎస్ చైర్మెన్ రాజుయాదవ్ నాయకులు, వినోద్ కుమార్, కృష్ణమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-మెదక్‌టౌన్

వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ.. తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూయూ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు సంగీత మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కొంతమంది సిబ్బందిని రెగ్యులర్ చేసి అనేక ఏండ్లుగా గ్రామ స్థాయిలో పేదలకు వైద్యాన్ని అందిస్తున్న ఏఎన్ఎం పట్ల నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. గత రెండు దశాబ్దలుగా పని చేస్తున్న ఏఎన్ఎం లను ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి వీరు తీసుకెళ్తున్నారని ఏకకాలంలో 36 రకాల రికార్డులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారన్నారు. గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న వీరిని రెగ్యులర్ చేయకపోవడం మోసం చేయడమేనని వారు అన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ పని చేయడం వలన పని భారం పెరిగిందన్నారు. ఓపీ డ్యూటీలతో పాటు నైట్ డ్యూటీలు ప్రభుత్వం వీరితో చేయిస్తుందన్నారు.యూని ఫామ్ అలవెన్స్ లు, సబ్ సెంటర్స్ కిరాయిలు ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2 వ ఏఎన్ఎం ల సమస్యను పరిష్కరించి రెగ్యులర్ చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఎరియర్స్ ను వెంటనే చెల్లించాలని, యూనిఫామ్ అలవెన్స్, ఇతర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, మంజుల, స్వర్ణ, విజయ, లక్ష్మి వీణ, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి..

ఒకరి ఆత్మహత్య, అనారోగ్యంతో మరొకరు..

ప్రమాదంలో గాయపడి మరో ఇద్దరు



నవతెలంగాణ-చేగుంట

మద్యానికి బానిసై.. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. మృతుని కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. రుక్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్(32) వృత్తి పరంగా వ్యవసాయం చేసేవాడు. అయితే ఇటీవలే అతడు మద్యానికి ఆకర్షితుడై.. ఆర్థిక ఇబ్బం దుల్లో కురుకుపోయాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపం చెందిన అతడు.. ఆదివారం తన భార్య జ్యోతికి వ్యవసాయ పొలం వ రకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళాడు. అతని అమ్మ మ్మ ఆగ సిద్దమ్మకు ఫోన్ చేసి.. 'నా కుటుంబం మంచిగా చూసుకో.. నేను చనిపోతున్నా' అని చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు వెళ్లి వ్యవసాయ క్షేత్రంలో చూడగా టేకు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రకాష్‌గౌడ్ తెలిపారు. మృతుడికి తొమ్మి దేండ్ల శ్రీనిత్య, ఆరేండ్ల జానవి అనే కూతుర్లు ఉన్నారు.

జ్వరంతో బాధపడుతూ..



జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. చేగుంట ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన రజిత(30)కు, చేగుంట మండలంలోని ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామానికి చెం దిన బ్యాగరి రాజుతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. అయితే ఈ నెల 6న రజిత జ్వరంతో బాధపడుతోందని సూరం పల్లిలో ఉన్న మామ భిక్షపతికి రాజు సమాచారం అందిం చాడు. దీంతో నార్సింగి మండల కేంద్రంలో ఉన్న చారి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆసుపత్రికి వెళ్లి చూసేసరికి మాటలు రాకుండా ఉందని సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వారు తెలిపారు. మృతురాలు తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపా రు.

వడ్లు నింపుతుండగా.. ట్రాక్టర్‌పై నుంచి పడి

నవతెలంగాణ-పాపన్నపేట

వడ్లు నింపుతుండగా.. ట్రాక్టర్‌పై నుంచి కిందపడిన ఓ వ్యక్తి.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ విజయ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన శేరాల దుర్గయ్య (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 4న పొలం దగ్గర కొడుకు మల్లేశంతో కలిసి ట్రాక్టర్‌లో వడ్లు నింపుతుండగా.. ప్రమాదశాత్తు ట్రాక్టర్‌పై నుంచి కిందపడిపోయాడు. గాయాలు కాగా.. మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య ఏషమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు...

ఆటో ప్రమాదంలో గాయపడి..

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆటోలో ఇంటికి వస్తుండగా.. ఎదురుగా వచ్చిన మరొక ఆటో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. మృతుని కుటుంబీకులు తెలిపిన వివ రాల ప్రకారం.. మండల పరిధిలోని మానేపల్లి చెందిన సాకలి ప్రశాంత్(24) ఇటీవలే అంగడి సరుకులు తీసుకొని.. ఆటో ఎక్కి ఇంటికి తిరుగు ప్రయా ణమయ్యాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న మరొక ఆటో అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొందరికి పాక్షికంగా, మరికొందరికి బలంగా గాయాలయ్యాయి. అయితే ప్రశాంత్ తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాదులో గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడు.. పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రేపు నర్సాపూర్‌లో మినీ మహానాడు



నవతెలంగాణ-నర్సాపూర్

ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రేపు(బుధవారం) తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని సాయి కృష్ణ గార్డెన్‌లో మినీ మహానాడు ను నిర్వహిస్తున్నట్టు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే గంగాధర్ రావు, మెదక్ పార్లమెంటరీ అధ్యక్షుడు ఇల్లందుల రమేష్‌లు అన్నారు. ఈ మేరకు సోమవారం సాయి కృష్ణ గార్డెన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో, పలు నియోజకవర్గాల్లో ఈ మినీ మహానాడు కార్యక్రమాలను జరుగుతున్నాయన్నారు. అంతేగాక ఈనెల 27, 28 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల కష్టాలను చూసి చలించిన కీర్తిశేషులు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే పార్టీ అధికారంలోకి రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. తెలుగుదేశం హయాంలో పటేల్, పట్వారి వ్యవస్థను. రాజు కోడు గూడు గుడ్డ అనే నినాదంతో రెండు రూపాయల కిలో బియ్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాక మండలాల ఏర్పాటు ప్రజల వద్దకు పాలన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు అన్నారు. కాగా ఈ మినీ మహానాడు సభకు జిల్లా నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు పుట్టి రాజు, నర్సాపూర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ హనుమంతు వెంకట రమణారావు, నాయకులు రామస్వామి, వీరేశమప్ప ,సంజీవ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో.. కంటి సమస్యలు దూరం



నవతెలంగాణ-నర్సాపూర్

కంటి వెలుగు కార్యక్రమంతో కంటి సమస్య లు దూరం అవుతావని శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం శివంపేట మండల పరిధిలోని భీమ్లా తండాలో వారు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్న, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రవి నాయక్, వైద్య బృందం సభ్యులు ఉన్నారు.

యువ సంఘర్షణ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు





నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్ సరూర్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన యువ సంఘర్షణ సభకు సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగులు భారీగా బయలుదేరి వెళ్లారు. ముందుగా నర్సాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగులు కాంగ్రెస్ నాయకులు నర్సాపూర్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనాల్లో నిరుద్యోగ సంఘర్షణ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగులు ఉన్నారు.

నిజాంపేట : యువ గర్జన మహాసభకు నిజాంపేట మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తరిలారు. వెళ్లిన వారలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు రామావత్ వినోద్, మోహన్ రెడ్డి, కాకి రాజయ్య ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, హబీబ్, నర్సింలు, చింతల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

22వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె





నవతెలంగాణ-మెదక్‌టౌన్

తమ సమస్యల పరిష్కారానికి ఐకేపి వీవోఏలు గత కొంతకాలంగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. కాగా 22వ రోజైన సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న దుకాణ సముదాయాలలో వీవోఏలు భిక్షాటన చేశారు. వర్షంలో సైతం టెంటు కిందే నిలబడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళా సంఘాలకు సేవలు అందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించడం లేదని, తమ న్యాయమైన కోరికలు తీర్చాలన్నారు. వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.



కేసీఆర్ వైఖరిని గజ్వేల్‌లో ఎండ గట్టండి



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న వైఖరిని గజ్వేల్ లో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ అన్నారు. సోమవారం గజ్వేల్ బిజెపి నాయకులు నంద గౌడ్, మనోహర్ యాదవ్, సురేష్ తదితరులు బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంశాఖ అమితాషా సూచన సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఎన్నికల్లో గజ్వేల్ లో బలమైన వ్యక్తిని రంగంలో దించేందుకు కార్యకర్తలు నాయకులు సూచించాలని ఆయన కోరారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఈ దశలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. 2023లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తుందని ఆయన చెప్పారు.

10న జరిగే సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ సదస్సుకు తరలిరండి



నవతెలంగాణ- సిద్దిపేట

ఈ నెల 10న సిద్దిపేటలో జరిగే సామాజిక తెలంగాణ పోలిటికల్ ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఆవిర్భావ సదస్సు ను విజయవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన రాజకీయ సమితి రాష్ర అధికార ప్రతినిధి భూంపల్లి మధు ప్రజలను కోరారు. సోమవారం సిద్దిపేట లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ఎర్పడ్డ బౌగోళిక తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. సామాజిక తెలంగాణా సాధన కొసం పొలిటికల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో పోటి చేసి దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు. సామాజిక తెలంగాణ కొసం మరో ఉద్యమం చెపట్టాలన్నారు. ఈ సదస్సు కు అధిధులుగా విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ మురళి మనొహర్, ప్రసాద్ గౌడ్, అంసొల్ లక్ష్మణ్ లు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అందె ప్రవీణ్, రావణ్ , ముత్యాల శ్రీనివాస్, కాకి రాజు ,మహిపాల్, బొల్లం స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 4వ వార్డ్ లో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ అఖిల రజిత వెంకన్న పరిశీలించారు. సిసి రోడ్డు పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్ కు సూచించారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , వర్క్ ఇన్స్పెక్టర్ ఎండి సాధిక్ , పైసా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ముక్క కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్లా స్వరూప శ్రీనివాస్ ఆర్ ఐ ఐలయ్య సిసి మహేందర్ వివోపి లక్ష్మి వివో ఏ వినోద కమిటీ మెంబర్ లావణ్య వీఆర్ఏ బాబురాణి వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి పౌరునికి రాజ్యాంగ గ్రంథాన్ని ప్రభుత్వమే ఉచితంగా అందించాలి



నవతెలంగాణ-తొగుట

ప్రతి పౌరునికి భారత రాజ్యాంగాన్ని ఉచితంగా అందించాలని డియెస్పి మండల ప్రచార కమిటీ అధ్యక్షులు కాసర్ల యాదగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. తరువాత తహసిల్దార్ కు భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో వినతిపత్రం అందించా రు. కార్యక్రమంలో మండల నాయకులు మాదారం మల్లేశం,రాజకు మార్, గంట యాదగిరి, నరేష్, రాజు, బిక్షపతి రాజు, రమేష్,కర్ణాకర్,రాంప్రసాద్,సుమన్, సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవ్ పూర్ మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన అక్కరాజు సుగుణ (43) అనే మహిళ ఇంటిలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితిలో పడిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను వంటిమామిడిలోని ఆర్ విఎం ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. గుండెపోటుకు గురై అక్కరాజు సుగుణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మండల రజక సంఘం నాయకులు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల రజక అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు అక్కరాజు కనకయ్య, రాజయ్య శ్రీనివాస్, రాచమల్ల పాండు జూపల్లి మహేశ్, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివారం బీరప్ప కల్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. జగదేవపూర్ మండల సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ తో కలసి బిరప్ప కళ్యాణం లో పాల్గొని ప్రతీక పూజాలు నిర్వహించారు. కులస్తులు అంత ఏకతాటిపై ఉండి పండుగను జరపడం సంతోషంగా ఉంది అన్నారు. ఇంత గొప్ప పండుగను నిర్వహించడం శుభపరిణామం అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య మండల కో ఆప్షన్ ఇక్బాల్ లకుడారం గ్రామ సర్పంచ్ ఐలయ్య,నాయకులు రాజు, లింగం, మంజుల గ్రామ నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

రియల్ దందా ఢమాల్

- అమ్ముకోవాలనుకునే వారికి చుక్కెదురు
- వ్యాపారం నిలిచినా తగ్గని భూముల ధరలు





నవతెలంగాణ- గజ్వేల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో రియల్ వ్యాపారం మందగించిది. నిత్యం వ్యాపారులతో కిటకిటలాడే రిజిస్ట్రేషన్, తహసీల్దారు కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఎనిమిదేళ్లుగా భారీగా సాగిన వ్యాపారం ఒక్కసారిగా స్థంభించిపోయింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో వ్యాపారులు పెట్టుబడులు పెట్టేందుకు జంకుతున్నారు. ఏదైనా అత్యవసర నిమిత్తం అమ్ముకోవాలనుకునే వారికి మార్కెట్ లేకపోవడంతో చుక్కెదురవుతోంది. వ్యాపారం అంతంతమాత్రంగానే ఉన్నా భూముల ధరలు మాత్రం దిగిరావడం లేదు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే స్థిరాస్తి వ్యాపారం పెరుగుతుందని భావించిన రియల్ వ్యాపారులకు నిరాశే ఎదురవుతోంది. ఆటు కేంద్రం, ఇటు రాష్ట్రం ట్రిపుల్ ఆర్ ఎటూ తేల్చకపోవడంతో వ్యాపారులు మునిగిపోయారు. మొన్నటివరకు జోరుగా సాగిన రియల్ వ్యాపారంలో గజ్వేల్ చుట్టు పక్కల భూముల ధరలు కొండెక్కాయి. 2014 వరం గంట ధర రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం. కనీసం గుంట స్థలానికి రూ.4 లక్షల నుంచి ఆరు లక్షలు పలుకుతుంది. మెయిన్ రోడ్డుకు ఉన్న భూములకు కనీసం ధరలు రాలేకపోతున్నాయి. దీంతో లక్షలకు పైగా నే వెచ్చిస్తున్నారు. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్డులో గజానికే కనీసం రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పలుకుతుంది. కాగా ఇటీవల కాలంలో స్థిరాస్తి వ్యాపారం ముదగించడంతో ధరలు తగ్గుతాయని భావించినా పలువురు మధ్యతరగతి ప్రజలకు నిరాశే ఎదురైంది. వ్యాపారం ముదగించినా ధరలు తగ్గడం లేదు. ఇదే క్రమంలో పలువురు తమ కుటుంబసభ్యుల పెళ్లిళ్లకు, ఆసుపత్రి ఖర్చు బదు. అత్యవసర సమయాల్లో అమ్ముకోవాలని చూస్తే డబ్బున్న వ్యాపారులు సగానికి సగం ధరకు అడుగుతుండడంటే ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో భూముల విలువ పెరగడమే కారణమని రియల్ వ్యాపారాలు అంటున్నారు. ఇటీవల కాలంలో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచింది. 30 శాతం పెంచిన ప్రభుత్వం గతేడాది మధ్యంతరంలోనే మరోసారి వడ్డించడంతో సరాసర వందశాతం వరకు ధరలు పెరిగాయి. గతంలో రూ.1లక్షల, ఎకరం ప్రభుత్వ మార్కెట్ విలువ ఉన్న భూమి ప్రస్తుతం రూ.20 లక్షలకు చేరింది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఈ సంవత్సరాంతానికి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగ నున్న స నేపథ్యంలో స్థిరాస్తి వ్యాపారులు, పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం లేవని తెలు స్తుంది. ప్రభుత్వం ఏదీ వస్తుందో అన్న మీమాంసలో పలువురు ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఎన్నికలు, అంతేకాకుండా సర్పం చ్, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఇలా వరుసబెట్టి ఎన్నికలే ఉండడంతో వచ్చే రెండేళ్ల వ్యాపారం మందకొడిగా సాగుతుందని భావించి పెట్టుబడిదారులు ముందుకు రావడం లేవని పలువురు రియల్ వ్యాపారులు అంటున్నారు. చేతిలో డబ్బు ఉన్న వ్యాపారులు అక్కడ ఇక్కడో భూములు కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నారు. ప్రస్తుత సమయంలో స్థిరాస్తి వ్యాపారం మందగించడం, ధరణి పోర్టల్లో మార్పులు రావడంతో రియల్ వ్యాపారులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. తప్పనిసరిగా రిజిస్ట్రేషన్(సేల్ డిబి చేసుకోవాల్సి వస్తున్నది. దీంతో ప్రభుత్వానికి భారీగా స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి వస్తుండడంతో స్థిరాస్తి వ్యాపారులు కొనుగోళ్లకు వెనుకంజ వేస్తున్నారు.

రీజినల్ రింగ్ రోడ్డుపై గిల్లికజ్జాలు

రీజనల్ రింగ్ రోడ్డుపై అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గిల్లికజ్జాలు పెట్టుకుంటుండడంతో స్థిరాస్తి వ్యాపారులు, ప్రజలు ఆందోళన రెందుతున్నారు. ట్రిపుల్ ఆర్తో రియల్ వ్యాపారం పుంజుకుంటుందని భావించిన వారికి నిరాశ తప్పుడు లేదు. రెండు ప్రభుత్వాలు మొదట్లో ట్రిపుల్ ఆర్ పై పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నాయి. కేంద్రం ప్రభుత్వం నేషనల్ హైవేస్ అథారిటీ ఆధ్వర్యంలో భారత్ పరిమల్ పథకం అనే కార్యక్రమం శ్రీకారం చుట్టింది., రాష్ట్ర ప్రభుత్వం సైతం తాము కూడా కడుతున్నట్లు మొదట్లో ఢంకా మోగించింది. హడావి డిగా భూసర్వేను రేయించింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మధ్యలో భేదాభిప్రాయాలు రావడంతో ఒక్క సారిగా ఆర్డర్ అంశం మరుగున పడిపోయింది. దీంతో రియల్ వ్యాపారులనే మట్టి కొట్టినట్లు అయింది.

సూరంపల్లి సర్పంచ్‌పై విచారణ చేస్తాం

- డీపీఎఫ్ జాతీయ కార్యదర్శి లింగన్న గారి శంకర్



నవతెలంగాణ- దౌల్తాబాద్

సూరంపల్లి సర్పంచ్ అయ్యంగారి నర్సింలుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతామని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమిల్ ఖాన్ హామీ ఇచ్చారు.సర్పంచ్ ను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్సి,ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు లింగన్న గారి శంకర్ అధ్వర్యంలో ఉప సర్పంచ్ స్వామి,బాధితులు సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబెద్కర్ జయంతి వెడుకల్లో పాల్గోనకుండా రాష్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు ఉపసర్పంచ్ స్వామిని, దళితులను అవమానపర్చిన సూరంపల్లి సర్ంచ్ నర్సింలును సర్పంచ్ పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో సర్పంచ్ పాల్గొనక పొవడం పై సూరంపల్లి వాట్సప్ గ్రూప్ లో ప్రశ్నించిన పాపానికి గ్రామ సర్పంచ్ పిల్లల తల్లిదండ్రులకు పొన్ చేసి సర్పంచ్ అనే స్థాయిని మరిచి బూతులు తిడుతు మీ బతుకులు ఎంత అంటు పొలీస్ కేసులు పెడుతానని ఎస్.ఐ.సి.ఐ,కమిషనర్ లకు చెప్పి సంగతి చెపుతానని మా కుటుంబ విషయాలలో జోక్యం చెసుకుంటు,మాల,మాదిగల ఎమి పికుతారో పిక్కోండి అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్న గ్రామ సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ,ఐపిసి ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కొరుతున్నాము. అంబేద్కర్ గారి జయంతులను గ్రామాలలో జరుపాలని,విగ్రహలను శుభ్ర పరుచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికి మాకు అధికారికంగా జరపాలని అదేశాలు రాలేదని తప్పుదొవ పట్టిస్తు అంబేద్కర్ గారి జయంతి జరపనందుకు,గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాలలో పాల్గోన కుండా నిర్లక్ష్యం, వివక్ష పాటించి తిరిగి దళిత యువకులను అవమానపరుస్తూ కేసులు పెడుతానని బెదిరింపుల కు పాల్పడుతున్న సర్పంచ్ పై చర్యలు తీసుకొని అయన నుండి మాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పొలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసి సర్పంచ్ పై కేసులు నమోదు చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో బహుజన రాజకీయ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి భూంపల్లి మధు,సిసిసి ప్రవీణ్,,ముత్యాల శ్రీ నివాస్,,బొల్లం లింగం, నవిన్, రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను విమర్శించే ముందు కేటీఆర్ ఆయన నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆత్తు, పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కిసాన్ సేల్ జిల్లా కోఆర్డినేటర్ నాయని నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులో జరగనున్న యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు ఏమిచ్చిన వారి కుటుంబానికి రుణం తీర్చుకోలేమని అన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో కేటీఆర్ వాఖ్యలు చేస్తున్నారని, వాస్తవాలను గమనించాలని ఉన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఎవరు ప్రకటించారో తెలంగాణ యావత్ ప్రజలకు తెలుసునని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ కాలు మొక్కిన మాట వాస్తవం కాదా అన్నారు. అధికారం ఉందని సోనియా కుటుంబ సభ్యులను విమర్శించడం సబబు కాదని అన్నారు. దేశ సేవే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం అర్పించి అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శిస్తే తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం లక్ష్మి, గాజుద్దీన్, ఫయాజ్, నరసవ్వ, రజిత, కనకయ్య, బిక్షపతి, అంజయ్య, చంద్రశేఖర్, యాదగిరి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇంద్రప్రియల్ గ్రామాలలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలు గిట్టు బాటులో కనిపిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అన్న దాతలు దళారులను ఆశ్ర మించి మోసానికి గురి కాకూడదని విజ్ఞప్తి చేశారు. రైతులు సురక్షితంగా ఉంటేనే రాష్ట్రం ,దేశం బాగుంటుందన్నారు. అదే మాదిరిగా ప్రభుత్వం కింటాల్‌కు060 రూపాయలను మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. మరొక విషయాన్ని అన్నదాతలు గుర్తు పెట్టుకోవాల న్నారు మీ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతులను తయారు చేసినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని వారు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దానిని మనందరం సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అన్నా రెడ్డి గారి వెంకటరెడ్డి , ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, ఉప సర్పంచ్ కడారి మల్లేశం, సిసికనకరాజు, పోతరా జు కిష్టయ్య, పోత రాజు భాస్కర్, దొడ్డి తిరుపతి ఉప పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయం

- స్వేరోస్ జిల్లాధ్యక్షుడు బొర్ర సురేశ్ కుమార్



నవతెలంగాణ-బెజ్జంకి

బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే బీఎస్పీ రాష్ట్రాధ్యక్షుడిగా తనదైన శైలిలో వ్యవహరించడంతో జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయవతి బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థిగా ఆర్ఎస్పీని ప్రకటించడం హర్షణీయమని స్వేరోస్ జిల్లాధ్యక్షుడు బొర్ర సురేశ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద స్వేరోస్ అధ్వర్యంలో కుమారి మాయవతి ఆర్ఎస్పీని తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థిగా ప్రకటించడంపై టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి సంబురాలు జరిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణాల పేదల అభ్యున్నతికి కోసం పాటుపడే వారి ఆశయాలకు స్వేరోస్ ఎల్లవేళల శాయశక్తుల కృషి చేస్తుందని సురేశ్ కుమార్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో స్వేరోస్ అనుబంధ కమిటీల నాయకులు ఆర్ఎస్పీ కలలను సాకారం చేసేల పట్టుదలతో పని చేయాలన్నారు.నాయకులు పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్, పర్శ రాములు, వెంకన్న, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సహకారంతో మున్సిపల్ అభివృద్ధి



నవ తెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో దుబ్బాక మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి చెప్పారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట పదో వార్డులో "బిసి కమ్యూనిటీ హాలో ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య తో కలసి చైర్ పర్సన్ వనిత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ,ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.5 లక్షలు,నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడిపి) రూ.5 లక్షల వ్యయంతో స్లాబ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.సీఎం కేసీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 11వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్, ఆర్ పీ సునీత, బిఆర్ఎస్ నాయకులు ఆస రవి, రాంప్రసాద్, మలేషియా శ్రీనివాస్, శ్రీశైలం,లక్ష్మీనరసవ్వ,భాగ్యమ్మ,కైసర్,సాధిక్,బొర్ర శ్రీను,ఎర్ర బాబా, నాని, మహేష్, శ్రీరాములు పలువురున్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కొనసాగుతున్న సమ్మె సోమవారం నాటికి పదవరోజుకు చేరుతుంది. సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడుతూ తమ నిరసనను తెలియజేశారు. సమ్మెకు ఏఐటియుసి నాయకులు సిపిఎం నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. న్యాయబద్ధమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోరాటానికి తమ పార్టీలు కార్మిక సంఘాల మద్దతు ఉంటుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం నిర్వహించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్, సిపిఎం నాయకులు కళావతి ,జూనియర్ పంచాయతీ కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి హామీలో ఎన్ఎంఎంఎస్‌ను రద్దు చేయాలి



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఉపాధి హామీ కూలీలకు గుదిబండగా మారిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్‌ను రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మిరుదొడ్డి మండలం ధర్మారంలో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ హాజరును రద్దు చేయాలన్నా రు. సంవత్సరానికి వంద రోజుల నుండి 200 రోజులకు పెంచాలని అన్నారు. కూలీల వలసల నివారణకు అమలులోకి వచ్చిన ఉపాధి హమి పథకంపట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కూలీ వ్యతిరేక విధానాల వల్ల కూలీలు తిరిగి వలస వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఏడాదికి వంద రోజుల పనిని కేవలం సగటు 40 రోజులు మాత్రమే కల్పిస్తున్నారన్నారు.కనీస వేతనాలు చెల్లించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. ఎన్.యంఎస్.ఎస్,అధార్ లింక్, నూతన బ్యాంకు ఖాతాల తీసుకొవాలనె అదేశాలతో కూలీలు అవస్థల పాలవుతున్నారన్నారు.ఉపాధి హమి హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలతో మోడి ప్రభుత్వ మెడలు వంచుతమన్నారు. పులి కల్పన సుమన్ నిర్మల రాజశేఖర్ పాల్గొన్నారు.

రేబర్తిలో ఎల్లమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు హోమం కార్యక్రమంలో రేబర్తి వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరేళ్ల రాజు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో కుటుంబ పాలన



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు మచ్చ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కుటుంబ పాలనకు చరమ గీతం పాడి కొద్ది రోజుల్లోనే ఫామ్ హౌజ్ కి ప్రజలు. పరిమితం చేస్తారని అన్నారు.నిరుద్యోగులకు బీఆరెస్ మంచి గుణపాఠం చెప్పింది అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వస్తుంది అని వచ్చిన వెంటనే ప్రతి రైతుకి 2లక్షల రుణమాఫీ. ప్రతి కుటుంబానికి పక్కా ఇళ్ల తో పాటు నిరుద్యోగుల ఉద్యోగ క్యాలెండర్ రూపొందిస్తోంది అన్నారు. ప్రతి కుటుంబంలో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెంక్షన్ అందిస్తుంది అన్నారు. మొదలయిన సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తుంది అన్నారు.ప్రజలు ప్రతి పార్టీని చూస్తున్నారు అని అందరికి ప్రజలే తగిన బుద్ధి చెప్తుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బు, అబ్దుల్ అజీజ్, వెంకటేష్, నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయంలో అన్నదానం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని ప్రజ్ఞాపూర్ లో పురాతన గణపతి దేవాలయంలో సోమవారం సంకష్టహర చతుర్ధి సందర్భంగా గణపతి విగ్రహానికి సంకష్టహర చతుర్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకర చేశారు. విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. నందాసు ఇందిర ప్రభాకర్ దంపతుల సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రేణుకా ఎల్లమ్మ దేవాలయం అధ్యక్షులు రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు.ఎంతో మహిమాన్విత దేవాలయం మహా గణపతి దేవాలయం అని దక్షిణ ముఖంతో భక్తులకు దర్శనం ఇస్తున్న పురాతన గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్,నాయకులు రవీందర్,అశోక్,మామిడి లక్ష్మి నర్సయ్య సురేష్,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల దోపిడీకి మాయావతి వత్తాసు



నవతెలంగాణ- గజ్వేల్

జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లను అన్ని కులాలకు పంపిణీ చేయాలని కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న బీఎస్పీ చీఫ్ మాయావతి రిజర్వేషన్లను దోచుకునే వర్గాలకు వత్తాసు పలుకుతోందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కొ ఇంచార్జి మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కొ కన్వీనర్ ముం ద్రాథి కృష్ణ మాదిగ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హరిత హోటల్ గజ్వేల్ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఉబ్బానీ ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహించిన భరోసా సభలో పాల్గొన్న మాయావతి ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయకుండా మాదిగల హృదయాలను గాయపరిచిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపితే బి ఎస్.పి తో కలిసి పని చేస్తామని తెలుపుతూ మాయావతి కి లేఖ రాసి మంద కృష్ణ మాదిగ మిత్రుత్వ ద్వారాలు తెరిస్తే , ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాయావతి ఆ ద్వారాలను మూసివేసిందని అన్నారు.మాయావతికి ఉత్తరాది చమార్ జాతవుల ప్రయోజనాలే తప్ప దక్షిణాది మాదిగల బతుకులు గురించి పట్టింపు లేదని అన్నారు. ఉత్తరాదిలో చమర్ జాతవులు ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోపిడీ చేస్తున్నారు, ఆ దోపిడీ కొనసాగాలనే స్వార్థంతోనే ఎస్సీ వర్గీకరణను మాయావతి వ్యతిరేకిస్తోందని అన్నారు. దక్షిణాది మాదిగల ఆకాంక్షలకు విలువనివ్వని స్వార్థపూరితమైన మాయావతి నాయకత్వం మాదిగలకు అవసరం లేదని అన్నారు. మాదిగలంతా బిఎస్పీకి దూరంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ జాతి ఆకాంక్షను మాయావతికి వినిపించి ఆమెను ఒప్పించడంలో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాజ్యాధికారం సాధిస్తే అన్ని పరిష్కారం చేసుకోవచ్చు అని మాట్లాడుతూన్న మాయావతి ఉత్తరప్రదేశ్ లో నాలుగు సార్లు రాజ్యాధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణను ఎందుకు చేయలేదు ? అని ప్రశ్నించారు. సైద్ధాంతికంగా ఎస్సీ వర్గీకరణను బలపరచని పార్టీలు రాజ్యాధికారం సాధించలేవు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దత్తు తెలపని పార్టీలు అధికారంలోకి వచ్చిన అమలు చేయలేరన్నారు. మాదిగలు రాజ్యాధికార భ్రమల్లో ఉండి బిఎస్పీని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బలపరిచే రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దామని అన్నారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నేతలు పోతగళ్ల లింగం మాదిగ,గజ్జల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్ట కర్ణకర్ తదితులున్నారు.

సూరంపల్లిలో వాటర్ ట్యాంక్ ప్రారంభం



నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో రెండు పడకల గృహాలకు సంబంధించిన వాటర్ ట్యాంక్ ను సోమవారం సర్పంచ్ అయ్యగారి నర్సింలు ప్రారంభించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం నిర్మించిన రెండు పడకల గృహాలకు మిషిన్ భగీరథ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకులు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. అదే మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం అగ్ర అగ్రహాన్నిగా నిలిచిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చిందం శ్రీనివాస్, భాగ్యమ్మ గంగాధరి స్వప్న స్వామి, స్వామి, బిఆర్ఎస్ కార్యకర్తలు గంగాధరి శ్రీనివాస్, స్వామి, పోచయ్య, రాజు, ఎల్లయ్య, ప్రభాకర్, మహేందర్, వాటర్ మెన్ సంఘని రాములు ,సఫాయి పోచయ్య ,దండు గోపాల్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహన్ని అపహరించిన దుండగులను అరెస్టు చేయాలి



నవతెలంగాణ మిరు దొడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహన్ని అపహరించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన రాజకీయ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి భూంపల్లి మధులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహన్ని మాయం చేయడాన్ని నిరసిస్తూ ధర్మారం లో జరుగుతున్న ధర్నామూడవ రోజు సంకర, మధులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితుల భూములను అన్యాక్రాంతం చేయడానికే అంబేద్కర్ విగ్రహన్ని మాయం చేశారన్నారు.నిందితుల పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెసినందున అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న 28 మంది దళితుల పై బనాయించిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ యంపిటిసి శ్రీ నివాస్, నాయకులు యాదగిరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌ను ఘనంగా సన్మానించిన రామకోటి సంస్థ



నవతెలంగాణ- గజ్వేల్

బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరిగి చెప్పుకుంటూ భక్తులను చైతన్య పరుస్తున్న విశ్వబ్రాహ్మణ ప్రచారకులు రొంజకల్లెపల్లి నవీన్ సోమవారం గజ్వేల్ లోని పల్లెపహడ్ ఆర్,ఆర్ కాలనీలో బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని భక్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు వారిని ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి వంశపార పర్యంగా బ్రహ్మంగారి జీవిత చరిత్ర మూలస్తంభం నుండి మొదలుకొని పూర్తయ్యే వరకు కాలజ్ఞాన గడియాలను తెలిపారున్నారు. హిందూ సనాతన ధర్మాన్ని నలుదిశలా వ్యాప్తి చేయడం శుభ పరిమాణం అన్నారు. కాలజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్లెఫహడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.







10న సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ సదస్సు



నవ తెలంగాణ రాయపోల్: ఎంతోమంది అమరవీరులు త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 మంది అమరుల త్యాగాల ఫలితంగా ఎర్పడ్డ బౌగోళిక తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు.సామాజిక తెలంగాణ సాధన కొసం పొలిటికల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో పోటి చేసి దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు. సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం చేపట్టాలన్నారు. జిల్లాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే బుధవారం 10వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు దళిత, బహుజనులు ప్రజాసామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరుణాకర్,రాజయ్య, మహేష్, సాజిద్,బిక్షపతి,బాలయ్య, భాస్కర్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

పాల్తి లత-అంజుకుమార్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన భవాని వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర బహుకరించడం జరిగిందని, వైశ్యభవనం గోశాలలో గోసేవ చేసినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ నేతి వేణు కుమార్, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, చొక్కారపు శ్రీధర్, పీఆర్వో అయిత శంకర్, నేతి ఉమారాణి, నేతి రాజెమ్మ , పాల్తి శివాంత్ పాల్గొన్నారు.

యువ సంఘర్షణకు బయలుదేరిన గజ్వేల్ నేతలు

నవతెలంగాణ- గజ్వేల్

హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ సంఘర్షణకు గజ్వేల్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు. కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, గుంటుక శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి, రవీందర్ రెడ్డి, ముత్యాలు, మోహన్ నక్క రాములు, రాజు, ఆంజనేయులు, వహీద్, మల్లేశం, నర్సింలు అదేవిధంగా జస్వంత్ రెడ్డి వర్గం నాయకులు విజయ్ కుమార్, మహ్మద్ అస్గర్, నదీమ్, సుదర్శన్, సమీర్, శ్రావణ్, యాదగిరి, రవీందర్, పరశు రాములు, కొమురయ్య, భాను, మనోజ్ తదితరులు బయల్దేరి వెళ్లారు.

తొగుట లింగాపూర్ గ్రామంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-తొగుట

ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరు హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్ అన్నారు.సోమవారం మండలం లోని లింగాపూర్ గ్రామంలో ప్రజ్ఞా పూర్ అధితి హాస్పిటల్ వైద్య క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరు వైద్య క్యాంపు పరీక్షలు చేసుకోవాలని సూచించా రు. ఇందులో అన్ని పరీక్షలు,మందులు వైద్యం ఉచితంగా లభించుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం సిపిఐ నాయకుల బృందం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో 9 మంది డాక్టర్లుకు కేవలం ముగ్గురు డాక్టర్ లు మాత్రమే డ్యూటీలో ఉండటం ఏంటని విద్యాధికారులను ప్రశ్నించారు. జిల్లాస్థాయి ఉన్నత అధికారులు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రినీ పట్టించుకోవడం లేదని దీంతో డాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జీ ఆర్డీవోకు సిపిఐ నాయకులు ఫిర్యాదు చేశారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు సోదరులు మొక్క జొన్నలు 14 శాతం మ్యాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి తీసుకురావాలన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఆన్లైన్లో పంట నమోదు ఉన్నట్టుగా ధృవీకరణ తీసుకోనీ వచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.1962 ను పొందాలన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సర్పంచులు పేర్యాల నవ్య దేవేందర్ రావు, తోట భాగ్యలక్ష్మి ఆంజనేయులు, గాజుల రమేష్, బోలుమల్ల చంద్రయ్య బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, నాయకులు లోనే మల్లేశం, రైతు బంధు కో ఆర్డి నేటర్ గవ్వ కిషన్ రెడ్డి, కార్యదర్శి ముంజ మల్లికార్జున్, సిబ్బంది సాయి కుమార్, చందు హమాలీలు పాల్గొన్నారు.

నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుందాం

- దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే
- మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

నియోజకవర్గాలకు అభివృద్ధి చేసుకుందామని, దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే అని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అధ్యక్షత నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా ఇంచార్జీ బోడకుంట్ల వెంక టేశ్వర్లతో కలిసి మాట్లాడారు. ఉప ఎన్నికల్లో తుపాకిరాముని లెక్క అలవికానీ హామీలు ఇచ్చి బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక ప్రజలను మోసం చేశారని, ఎలా మోసం చేసాడో నేడు కూడా మేము చేసిన పనులకు తాను చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నది మా బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆయన ప్రతి పక్షంలో ఉన్నాడు. పనులు మా ద్వారానే జరుగు తాయన్న కనీస సోయి తెలియదా అని ప్రశ్నించారు. మేము రోడ్డు వేస్తే వారు ఫొటోలు దిగుతున్నా రని, ఈ విషయంలో ప్రజలు సిగ్గుపడుతున్నామన్నారు. చందాపూర్ రోడ్డు మేము వేస్తే తాను మంజూరు చేయించానని చెప్పుకోవడం సరి కాద న్నారు. నియోజకవర్గములో తొగుట మండల త్యాగాలు వెలకట్టలేని వని, అందుకే ఇక్కడి బీటీ రోడ్లు రిన్యూవల్ చేయించడం జరిగిందన్నారు. నాడు కరువు మండలాల్లో దుబ్బాక నియోజకవ ర్గం ముందు వరుసలో ఉండేదని, నేడు మల్లన్న సాగర్ నిర్మాణంతో ఈప్రాంతం సస్యశ్యామలం అయిందని హర్షం వ్యక్తం చేశారు.బీజేపీ ఎమ్మెల్యే గా రఘునందన్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ లో మరో సారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని జిల్లా ఇంచార్జి బోడకుంట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలు మన గెలుపుకు గీటురాయిలని జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడు తూ మాయమాటలు చెప్పి పాపం మూటగట్టుకు న్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడవెల్లి లో మునిగి పాపాలు పోగొట్టుకోవాలన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా వొచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.అంతకు ముందు ప్రోఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి అమ రులకు నివాళి అర్పించారు. గొల్ల, కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ కి గొంగడి, గొర్రె పిల్లతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, భూంపల్లి మనోహరవరావు, సోలిపేట సతీష్ రెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి.బీఆర్ ఏస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఎండీ కలిమోద్దిన్, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, మార్కెట్ కమిటీ, సొసైటీ వైస్ ఛైర్మన్లు కంది రాంరెడ్డి,కుర్మ యాదగిరి, ఎంపీటీసీ సుతారి లలిత రమేష్,మం డల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమా ర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాం రెడ్డి,కుంభాల శ్రీనివాస్, చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చేర్మెన్లు గడీల అనిత,బక్క కనకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిడి భిక్షపతి తో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నాన్‌టీచింగ్ వర్కర్స్‌ను క్రమబద్ధీకరణ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్ ని క్రమబద్ధీకరణ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం సిద్దిపేట జిల్లా ప్రథమ మహాసభను ప్రతిభ డిగ్రీ కాలేజీలో సంఘం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త సచివాలయం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రకటించిన విధంగా రాష్ట్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు మోడల్ స్కూల్ హాస్టల్స్ లో నాన్ టీచింగ్ వర్కర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారందరినీ కూడా క్రమబద్ధీకరణ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేజీబీవీ లలో సుమారు 20 ఏళ్లుగా నాన్ టీచింగ్ వర్కర్లు పనిచేస్తున్నారని, వారి సమస్యల గురించి ఆలోచించే నాధుడే లేడని అన్నారు. బంగారు తెలంగాణలో ప్రభుత్వం మహిళా కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించకుండా, వీక్ ఆఫ్ లు అమలు చేయకుండా, వాటిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా తమది సంక్షేమ ప్రభుత్వం అంటూ ఆర్భాటాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే కెసిఆర్ క్రమబద్ధీకరిస్తామని తెలిపిన జాబితాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మరియు మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను ప్రభుత్వాలు అమలు చేయాలని ప్రభుత్వమే కార్మికులకు గుర్తింపు కార్డులను అందించాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులందరికీ కలుపుకొని ఐక్య ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ సంఘం రాష్ట్ర కోశాధికారి మాధవి ,సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, కేజీబివి వర్కర్లు పద్మ,శ్రీలత, కాశీనాథ్,రజినీ,కవిత,కళ్యాణి,దుర్గమ్మ తో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ హాజరయ్యారు.

విద్యార్థి, యువజన వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించుదాం

- మే 15న హుస్నాబాద్ లో భారీ బహిరంగ సభ
- వేలాదిమంది తరలి రావాలని
- ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల పిలుపు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగాన్ని, యువజన రంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ దేశాన్ని తిరోగమన పద్ధతిలో తీసుకెళ్తున్నాయని, నిరుద్యోగాన్ని పెంచుతూ, ఉపాధి కల్పించడంలో విఫలం చెందాయని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడానికి యువత ముందుకు రావాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శులు కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్దన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఈనెల 15న హుస్నాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం నియోజకవర్గ స్థాయి ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి 8 సంవత్సరాలు గడుస్తున్నా కనీసం ఒక కోటి ఉద్యోగాలు భర్తీ కూడా చేయలేదన్నారు. విద్యారంగంలో బడా కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేసి విద్యను ప్రైవేటీకరణ దిశగా పయనింపజేస్తున్నారని విమర్శించారు. విభజన హామీల్లో పొందుపరిచిన కాజీపేట రైల్వే కోచ్, గిరిజన విశ్వవిద్యాలయం నవోదయ పాఠశాలలు నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి దేశంలో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యమ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలపై పోరాటం చేయడానికి ప్రజలను చైతన్యం చేస్తానన్నారు. బిజెపికి హటావో దేశ్ కి బచావో నినాదంతో హుస్నాబాద్ లో మే 15న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు,యువకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ రాజకుమార్, రామగళ్ల నరేష్, కె.ప్రశాంత్, కుమార్, మిట్టపల్లి సుధాకర్, తంగళ్ళపల్లి రఘు, ఈశ్వర్, బిచ్చల శ్రీను పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య



నవతెలంగాణ- గజ్వేల్

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య కోరారు. గజ్వేల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఇందిరా క్రాంతి పథంలో పని చేస్తున్న వీవోఏలకు కేవలం రూ.3900 వేతనాలు అందజేస్తూ వీఎల్ఆర్, అభయ హస్తం, డ్వాక్రా గ్రూపులకు లోన్లు ఇప్పించడం కట్టించడం, వడ్ల కొనుగోలు కంటి వెలుగు నర్సరీలు ప్రజల చేత మొక్కలు నాటించడం తదితర రకాలుగా ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో జరిగే విధంగా చేస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న గృహావసర ఖర్చులు, విద్య వైద్యం రోజువారి అవసరాలు పెరిగిన వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వీవోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలని, ప్రతినెలా జీతాలను వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం కోసం సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నికిత, రాములు సరిత మౌనిక లత రాజు బిక్షపతి సీ ఐ టీ యూ నాయకులు రంగారెడ్డి చారీ పాల్గొన్నారు.

పేదలకు అండగా కేసీఆర్



నవతెలంగాణ- గజ్వేల్

పేదలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉంటున్నారని గజ్వేల్ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గం తో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదలకు కావాల్సిన అన్ని పథకాలను అమలు చేస్తూ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతులకు రుణ మాఫీ, కాకుండా పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తున్నారని అన్ని వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలు నిర్మాణం జరుగుతున్న అన్నారు. అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

నిరుద్యోగ మిలియన్ మార్చ్‌ను యప్రదం చేయండి



నవతెలంగాణ-జిన్నారం

నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి, జిన్నారం మండల మండలం ఇంచార్జ్ బైండ్ల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు లక్ష్మణరావులు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయానే డిమాండ్తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ హాజరుతున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్దూరి రాజు,మద్దూరి మహేష్, అగ్రహారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



నవతెలంగాణ-మిరుదొడ్డి

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని లింగు పల్లి సర్పంచ్ బాల నరసిం హులు అన్నారు. సోమవా రం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రైతులకు ప్రతి ఏటా ఎకరాకు పదివేల రూపాయల చొప్పున రైతు బంధు పథకాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. ప్రభుత్వ సంక్షేపతకాలు ప్రతి ఇంటింటికి అందే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తాం తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనియాల్ చేస్తున్న అన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి బిఆర్ఎస్ ,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతగానో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దుబ్బాక అభివృద్ధి చేస్తున్న బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడిన వ్యక్తికి గాయాలు



నవతెలంగాణ-దుబ్బాక

అదుపుతప్పి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మీద నుండి కింద పడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన దుబ్బాక పురపాలికలో సోమవారం జరిగింది. 108 సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక పురపాలక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన అందెం వేణు రెడ్డి (45) ఆర్టీసీ లో ప్రైవేటు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం దుంపల పల్లి నుండి దుబ్బాక కు తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఏదుళ్ల చెరువు కట్ట మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్న 108 సిబ్బంది వేణు రెడ్డిని మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఘటనకు సంబంధించి ఇంకా ఎలాంటి కేసు నమోదు కాలేదని దుబ్బాక పోలీసులు తెలిపారు.

నేడు కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-తొగుట

నేటినుండి బ్రమ్మన బంజేరు పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం అవుతుందని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మల్లన్నసాగర్ ముం పు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్రమ్మన బంజేరు పల్లి గ్రామంలో సోమవారం,మంగళవారం 2 రోజు ల పాటు లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాల యంలో కంటి వెలుగు శిబిరం కొనసాగ నుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

భూసార కేంద్రానికి పరికరాలు, సిబ్బందిని కేటాయించండి



నవతెలంగాణ- గజ్వేల్

భూసార పరీక్ష కేంద్రానికి పరికరాలు సిబ్బంది ఏర్పాటు చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్ లోని నూతనంగా నిర్మించిన రాష్ట్ర సచివాలయంలో ఐఏఎస్ వ్యవసాయ సహకార ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావును మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కలిసి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో గల రైతులందరికీ ఉపయోగపడేలా గజ్వేల్ మార్కెట్ యార్డు నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా భూసార పరీక్ష కేంద్రంను ఇటీవల మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. కావున భూసార పరీక్ష కేంద్రం నందు తగిన సిబ్బందిని, లాబరేటరీ పరికరములు సమకూర్చి రైతులందరికీ అందుబాటులో ఉండేవిదంగా ఆదేశాలు ఇవ్వవల్సిందిగా వారికి విన్నవించడం జరిగిందని అన్నారు. వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

భాస్కర్‌కు సముచిత స్థానం కల్పిస్తాం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మెదక్ పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గాడిపల్లి భాస్కర్ ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ గజ్వేల్ నుండి పోటీ చేస్తున్నందున భాస్కర్ సేవలు ఎంతో అవసరం అని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలకు విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకపోయి పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన సూచించారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త నాయకులు సమిష్టిగా ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. 2001 నుండి పార్టీ కోసం పనిచేసిన వారందరికీ గుర్తింపు ఇస్తున్నామని ఆయన చెప్పారు. గాడిపల్లి భాస్కర్ సేవలు పార్టీకి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు కలిసి పని చేస్తూనే వచ్చే ఎన్నికల్లో ప్రత్యర్థులు ఉంటే డిపాజిట్ దక్కదని ఆయన చెప్పారు. పార్టీ బలోపేతానికి భాస్కర్ కృషి చేయాలని ఆయనకు సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రజా ప్రతినిధులను, మాజీ ప్రజాప్రతినిధులను పార్టీ దూరం చేసుకోదని ఆయన చెప్పారు. గతంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కు పలు సూచనలు సలహాలు మంత్రి హరీష్ రావు ఇచ్చారని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు.

నేటి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజీరెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో బేగంపేట, వడ్డేపల్లి, ఎల్కల్, రామారం, సయ్యద్ నగర్, టెంకం పేట్, వీరనగర్, గొల్లపల్లి, వీరారెడ్డి పల్లి, అంకిరెడ్డి పల్లి 10 గ్రామాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరవుతారు. కాబట్టి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



నవతెలంగాణ-మద్దూరు

పంట నష్టం రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని మర్మముల శివారు బంజర గ్రామంలో చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మర్మముల శివారు బంజర గ్రామానికి చెందిన మీసా రాముడు(35) తన వ్యవసాయ పొలంలో వేసిన పంటలు దెబ్బతిని పంట నష్టం రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మద్యం మత్తులో ఈ నెల 5న తన పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య మీసా రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను సోమవారం హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా సల్ల ప్యాకెట్ల పంపిణీ చేశారు. టిపిసిసి మెంబర్ కెడం లింగమూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ వల్లపు రాజు ,భూక్య సరోజన, ఎండీ హసన్, కల్లబెల్లి కావ్య, మాజీ వార్డ్ మెంబర్ పచ్చిమట్ల రాధక్క , బీసీ సెల్ పోతుగంటి బాలయ్య ,ఎస్టీ సెల్ బికే నాయక్ ,జిల్లా మాజీ కన్వీనర్ వెన్న రాజు ,గుడాల నాగులు, బూరుగు కిష్ట స్వామి, ఆయుధ శ్రీధర్ ,జవహర్లాల్ మార్పాక గణేష్ ,గడిపే రమాదేవి ,కమలమ్మ, మౌనిక ప్రశాంత్ ,హెూండా రమేష్ ,బూరుగు సతీష్, జల్ల రమేష్, పంపరి సంపత్, వేల్పుల సంపత్ ,పున్న రంజిత్ , విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆహ్వానం



నవతెలంగాణ-తొగుట

పెద్దమ్మ వార్షికోత్సవానికి రావాలని ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఆహ్వానం అందించారు. మండలం లోని వేంకట్రావుపేటలో గ్రామంలో ఈ నెల తేదీ 10 నుండి తేది 11 వరకు జరగనున్న పెద్దమ్మ కల్యాణోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవ్ నేనీ రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కత్తుల రమేష్,ఆధ్వర్యం లో సంఘం ప్రతినిధులు మత్స్య శాఖ చైర్మన్ నాగు లపల్లి రాజయ్య,తిప్పరమైన నర్సయ్య,పంది నర్సింలు,ఇప్ప శ్రీను,ఓలపు రాజు తదితరులు ఉన్నారు.